# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 07-12-2024,** మెదక్ జిల్లా, చేగుంట మండల పరిధిలోని, ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన,గుర్రాల యాదయ్య ముదిరాజ్, గత 20 సంవత్సరాలుగా అనారోగ్యానికి గురై శనివారం అకాల మరణం చెందాడు, ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి తలారి బిక్షపతి ముదిరాజ్, మండల అధ్యక్షులు బెదర బోయిన నాగభూషణం ముదిరాజ్,మృతుని కుటుంబాన్ని పరామర్శించి ,5100 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు,
ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బెదరబోయిన మల్లేశం ముదిరాజ్ ,
గ్రామ అధ్యక్షులు అక్కల మహేష్ ,గుర్రాల రాములు, బెదరబోయిన చంద్రం, బేగంపేట జగదీశ్వర్, బెదరబోయిన ఆంజనేయులు, నీల స్వామి, గుర్రాల నాగరాజు, గుర్రాల రాజు, పిట్ల నర్సింలు, ఇందూరు పోచయ్య ,చౌదరి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం

### సంగోది పరమేష్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ యాప్రాల్** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని యాప్రాల్ పట్టణంలో అయ్యప్ప మహా పడిపూజ దీపక్ గురు స్వామి, (39 పడి) ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పడిపూజ మహా కార్యక్రమానికి దీపక్ గురు స్వామి ఆధ్వర్యంలో 39వ పదునెట్టాంబడి పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. పడిపూజ కార్యక్రమం సంగోది పరమేష్ కుమార్ గురుస్వామి ఇంటి ఆవరణలో హరిహర సుతుడు అయ్యప్ప మహా పడి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేష్ గురుస్వామి మాట్లాడుతూ ఈ మహా పడిపూజ నిర్వహించడం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని అయ్యప్ప సేవ చేసుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. పడిపూజకు హాజరైన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మహత్తర పూజా కార్యక్రమానికి ఎక్స్ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్ జి హాజరై మాట్లాడుతూ కేరళ ప్రభుత్వం ఎరిమేలి, పంబ ప్రదేశాలలో తెలంగాణ స్వాములకు ప్రత్యేక వసతులు కోసం 50 ఎకరాలలో తెలంగాణ అయ్యప్ప స్వాముల భవనము ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్య అతిథులుగా మురళీధర్, మాజీ (ఆల్ ఇండియా బిజెపి జనరల్ సెక్రటరీ), సత్యనారాయణ, సబ్ ఇన్స్పెక్టర్ చార్మినార్ ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు సివిల్ స్వాములు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# సత్తుపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో టెలి మానస్ కార్యక్రమం



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ డిసెంబర్ 07.** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో శనివారం రోజు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సత్తుపల్లి నందు టెలి మానస్ కార్యక్రమం జరిగింది ఈకార్యక్రమానికి గంగారం ప్రభుత్వ హాస్పిటల్ నుండి డాక్టర్ వికాస్, మరియు డాక్టర్ ప్రసన్న హాజరవడం జరిగింది, ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వికాస్ మాట్లాడుతూ పిల్లలు ఒత్తిడికి గురైనపుడు టోల్ ఫ్రీ నెంబర్ 14416 కి ఫోన్ చేసి డాక్టర్ గారి సలహాలు తీసుకోని ఒత్తిడి నుండి బయట పడాలని తెలియ జేశారు. అలాగే ప్రిన్సిపాల్ డా " బి. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి లోనైనపుడు టోల్ ఫ్రీ నంబర్ ఉపయోగించుకోవాలని, తమకున్న సమస్యలును తల్లి తండ్రులకు గాని, తమ టీచర్స్ గాని, ఫ్రెండ్స్ గాని చెప్పి ఒత్తిడి నుండి బయట పడాలని, ప్రతి రోజు యోగ చేసి మనసు ప్రశాంతంగాఉంచుకోవాని తెలియజేసారు, అలాగే ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాకులు లలితమ్మ, ప్రమీల, వనజరాణి, కల్పన, సత్యనారాయణ,కృష్ణవేణి, వెంకటేశ్వరరావు, జబీన, సంధ్యారాణి, ప్రియాంక, అజయ్, వెంకటేశ్వర్లు పాల్గోన్నారు

# సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )** ఎన్నో ఏళ్లుగా తెలంగాణ సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు కనీస జీతంతోపాటు ఉద్యోగులుగా గుర్తించి వెంటనే రెగ్యులర్ చేయాలని ఆ సంఘం అధ్యక్షుడు గాదెనబోయిన నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు సమ్మె నోటీసులను నేరేడుచర్ల ఎంఈఓ మరియు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లకు సమ్మె నోటీసులు అందజేశారు. చాలీచాలని వేతనంతో బాధపడుతున్నామని ,తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,తక్షణమే వారికి కనీస వేతనం అందించాలని, వెంటనే వీరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగుతున్నట్టు సమ్మె నోటీసులు అధికారులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ%శీ% వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి,కోశాధికారి పద్మ, సబియా, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి ఉమేన్ కబడ్డీ పోటీలకు విద్యార్థిని ఏంపిక



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 07 డిసెంబర్** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని రహీమ్ ఖాన్ పేట,ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పి.వైష్ణవి,అనే విద్యార్థిని రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.గిగంధగార్,వ్యాయామ ఉపాధ్యాయుడు మామిడి శ్రీనివాస్,ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యర్యంలో సీనియర్ ఉమేన్ విభాగంలో జిల్లా స్థాయి లో అత్యంత ప్రతిభ కనబరచిన వైష్ణవి,రాష్ట్ర స్థాయి కి ఎంపికయ్యారు.ఈ నెల.7,8,9 వరకు హైదరాబాద్ లో లోని లాల్ బహదూర్ స్టేడియం లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు.


# ప్రమాదాల నివారణ కోసమే ఏడుపాయల్లో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు

### జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి




**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట డిసెంబర్ 7.**మెదక్ జిల్లా పాపన్నపేట మండల్ ఉన్న ఏడుపాయల వన దుర్గ భవాని మాత సన్నిధానం వద్ద ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు గాను ఔట్ పోస్టు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రఖ్యాతి గాంచిన ఏడుపాయల వన దుర్గ మాత సన్నిధిలో ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్ట్ ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తాను మెదక్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టేటప్పుడు ఏడుపాయలలోప్రతినెల ఇద్దరు ముగ్గురు నదిలో పడి మృతి చెందిన సంఘటన తమ దృష్టికి వచ్చి కలత చెందానన్నారు. అప్పటినుండి తమ దృష్టాంత ప్రాజెక్టు నీటి ప్రమాదాల మీది కేంద్రీకరించి ప్రమాద నివారణకోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామన్నారు. అప్పటినుంచి ప్రమాదాల సంఖ్యను 90% నివారించగలిగామన్నారు.డబ్బులు పోతే మళ్ళీ సంపాదించుకోవచ్చు ,కానీ ప్రాణం పోతే తిరిగి రాదు అన్న ఉద్దేశంతో ఏడుపాయలలో అవుట్ పోస్టును మళ్ళీ పునరుద్ధరిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఏదైనా సంఘటన జరిగితే పాపన్నపేట నుండి పోలీసులు ఏడుపాయలకు రావాలంటే 20 కిలోమీటర్లు రావాల్సి ఉంటుందని , జరగరాని సంఘటన జరిగాక వారు సంఘటన ప్రదేశానికి చేరుకుంటారని తెలిపారు. ఇక ముందు అలా జరగకూడదన్న ఉద్దేశంతో అవుట్ పోస్ట్ ఏర్పాటు చేశామన్నారు. ఏడుపాయలలో ప్రమాదల నివారణ కోసం బోటింగ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిందిగా గతంలో ఆలయ ఈవోకు చెప్పినప్పటికీ ఆయన కనీసం పట్టించుకోలేదని, ఇప్పటికైనా బోటింగ్ ఏర్పాటు చేయాలని ఈవోకు సూచించారు. ఇకనుండి అవుట్ పోస్టులో ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ తో పాటు నలుగురు పోలీసులు ఉంటారన్నారు. వీరి వెంట మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ రెడ్డి, సిఐ రాజశేఖర్ రెడ్డి, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్, కొల్చారం ఎస్ఐ గౌస్, ఏడుపాయల ఈవో చంద్రశేఖర్ తదితరులున్నారు.

# ప్లాటు ఒరిజినల్ డాక్యుమెంట్స్ వరదల కారణంగా తడిసి పాడైపోయినాయి



भारतीय गैर न्यायिक
पचास रुपये ₹.50
FIFTY RUPEES Rs.50
INDIA NON JUDICIAL
తెలంగాణ तेलंगाना TELANGANA
W 324218
SUB-REGISTRAR HAYATHNAGAR, R.R. DIST.
TRUE COPY
సబ్-రిజిస్ట్రారు కార్యాలయము హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా



Registration & Stamps Department
Government of Telangana
STATEMENT OF ENCUMBRANCE ON PROPERTY
Application Number: 966021 Cash Receipt No : 11695 of Year 2024 Statement Number: 159060101
Sri/Smt. CH. BALANARSAIAH having searched for a statement giving particulars of registered acts and encumbrances if any, in respect of the under mentioned property
Village: HAYATHNAGAR AMANGAL, Plot Number: 332 , Survey Number: 60/2,60/3,60/4,60/5,60/6, Bounded by NORTH: BY ROAD 25 WIDE, SOUTH: BY PLOT NO 323, EAST: BY PLOT NO 331, WEST: BY NEIGHBOURS
Search has been made in Book 1 and in the indexes relating to for 41years from 01-01-1983 to 13-06-2024 for acts and encumbrances affecting the said property, and that on such search the following acts and encumbrances appear.

| Sl. No. | Description of the Property | Registration Date, Execution Date, Presentation Date | Nature & Mkt. Value, Con. Value | Name of Parties Executant (EX) & Claimants (CL) | Vol/Pg No., CD No., Doct No./Year [Schedule No.] SRO |
|---|---|---|---|---|---|
| 1/1 | VILL/COL: HAYATHNAGAR (AMNAGAL) W-B: 0-0 SURVEY: , 60/2, 60/3, 60/4, 60/5, 60/6, PLOT: , 332, EXTENT: , 406.000 Y, Boundaries: [N]: BY ROAD 25'WIDE [S] B PLOT NO.323 [E]: BY PLOT NO.331 [W]: BY NEIGHBOURS | (R) 17-10-1984 (E) 12-10-1984 (P) 12-10-1984 | SA SALE Mkt.Value:Rs. 6100 Cons.Value:Rs. 6100 | 1.(E)ARUNKUMAR 2.(E)M.MUKESH 3.(E)M.SURESH 4.(E)M.LAKSHMINARAYANA 5.(E)HEERA BAI 6.(C)CHINNA BAL NARSAIAH 7.(E)B.VISWESWAR RAO (GPA HOLDER) 8.(E)CH.HANUMANTH RAO(GPA HOLDER) | 1627/259 10406/1984 [@] of SRO HAYATHNAGAR(1 502) (erstwhile HYDERABAD(EAST)) |

Application No. : 966021
Statement No. : 159060101
Cash Receipt No.: 11695 of Year 2024
Sub-Registrar : HAYATHNAGAR 1502

THE SEAL OF THE SUB-REGISTRAR HAYATHNAGAR, R.R. DIST.
Signature of Register Officer (HAYATHNAGAR)
సబ్-రిజిస్ట్రారు కార్యాలయము హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా** పేపర్ ప్రకటన ఇట్టి విషయాన్ని ఖమ్మంలో ఉన్న త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఒరిజినల్ డాక్యుమెంటు గురించి పిటిషన్ ఇవ్వడం జరిగింది
తేదీ:6-12 -2024, ఖమ్మం శ్రీయుత గౌరవనీయులైన ఖమ్మం పట్టణ త్రీ టౌన్ సీఐ గారికి నేను అనగా బిజ్జాల భాస్కర్ మా నాన్నగారి పేరు బిజ్జాల చిన్న బాలనరసయ్య మా నాన్నగారు 1984 సంవత్సరంలో హైదరాబాదు హయత్ నగర్ బంజారా కాలనీలో 406 గజాల ప్లాట్ తీసుకున్నాడు. ప్లాట్ నెంబర్ 332, డాక్యుమెంటు 10406 ఈ నెంబర్ గల ఒరిజినల్ డాక్యుమెంటు మా దగ్గర ఉన్నవి. ఈ సంవత్సరం సెప్టెంబర్ నెలలో వర్షాల కారణంగా ఫ్లడ్ వచ్చి ఒరిజినల్ డాక్యుమెంట్ మొత్తం తడిసి డామేజ్ అయినాయి మేముండే ఇల్లు కాల్వ వొడ్డు మోతీ నగర్ ఇంటి నెం : 2-5-588/1 ఈ నెంబర్ గల ఇంటిలో నివాసం ఉంటున్నాము . మా నాన్నగారు అయినా బిజ్జాల చిన్న బాల నర్సయ్య పోయిన సంవత్సరం 11/10/2023 రోజున ఆరోగ్యం బాగోలేనందున చనిపోవడం జరిగింది. మా నాన్నగారిది ఆధార్ కార్డు డెత్ సర్టిఫికెట్ ఫ్యామిలీ సర్టిఫికెట్ దానితోపాటు ల్యాండ్ కు సంబంధించిన జిరాక్స్ లు దానితోపాటు నా ఆధార్ కార్డు కూడా జతపరచడం జరిగింది.
ఇట్లు తమ విధేయులు బిజ్జాల భాస్కర్ ఫోన్ నెం : 9032051026

# సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా ఎన్ సి సి క్యాడెట్ల రక్తదానం






**సిద్దిపేట, నర్సాపూర్ చౌరస్తా// మనప్రజాప్రతినిధి,** డిసెంబర్ 7 వ తేదీ సాయుధ దళాల పతాక దినోత్సవంను పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ సిద్దిపేట ఎన్ సి సి క్యాడెట్లు రక్తదానం చేశారు. 9 తెలంగాణ బెటాలియన్ కరీంనగర్ లో భాగమైన ఎన్ సి సి యూనిట్ బెటాలియన్ ఆదేశాలమేరకు, లయన్స్ క్లబ్ సిద్దిపేట మరియు సిద్దిపేట జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త అధ్వర్యంలో నర్సాపూర్ చౌరస్తాలోని అభయజ్యోతి మానసిక వికాస పాఠశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎనిమిది మంది క్యాడెట్లు రక్తదానం చేశారని కళాశాల ఎన్ సి సి కేర్ టేకర్ బి కృష్ణయ్య తెలిపారు. వీరితోపాటు కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు కూడా రక్తదానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా॥ హెచ్ మధుసూదన్ , బి కృష్ణయ్య, లయన్స్ క్లబ్ అధికారులు జోజి, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన తూప్రాన్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్

### తూప్రాన్ కు మరిన్ని నిధులు కేటాయించాలని కోరిన వైస్ చైర్మన్
### జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి ఆశీర్వాదాలు తీసుకున్న వైస్ చైర్మన్ శ్రీనివాస్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 07,**మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ (పెయింటర్ శీను) పుట్టినరోజు వేడుకల సందర్భంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసి ఆశీర్వాదం తీసుకున్న నందాల శ్రీనివాస్ అనంతరం తూప్రాన్ అభివృద్ధికి మరిన్ని నిధుల కేటాయించాలని ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని అందించారు.. ఇంతకుముందు పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి ని నంద్యాల శ్రీనివాస్ శాలువ తో ఘనంగా సన్మానించారు అనంతరం ముఖ్యమంత్రి కూడా వైస్ చైర్మన్ శ్రీనివాసులు ను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి అనుచరుడు రాజ్ డిజిటల్ మేడ్చల్ అధినేత కొండారాజు తదితరులు పాల్గొన్నారు..

# ఉగాది పచ్చడిలా రేవంత్ రెడ్డి ఏడాది పాలన

### సిపిఐ ధనుంజయ నాయుడు వ్యాఖ్య



**పాలకవీడు (మన ప్రజాప్రతినిధి దినపత్రిక )**రేవంత్ రెడ్డి ఏడాది పరిపాలన ఉగాది పచ్చడిలాగా ఉందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. శనివారం నాడు ఆయన పాలక వీడు మండల కేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి ముల్ల జానయ్యతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఏడాది పరిపాలన కొంచెం తీపిగా కొంచెం చేదుగా కొంచెం వగరుగా కొంచెం పులుపుగా ఉన్నదని అధికారంలోకి వచ్చేందుకు ఆరు గ్యారంటీలను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజా మద్దతుతో మరియు ఆనాటి అధికార పార్టీ పట్ల ఉన్న వ్యతిరేకతతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం 500 కే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల లోపు విద్యుత్ ఉపయోగించుకునే గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్ సౌకర్యం లాంటి మూడు పథకాలు అమలు చేశారని రెండు లక్షల రూపాయల రుణమాఫీ విషయంలో ప్రభుత్వానికి ప్రతిపక్షాలకు కొన్ని భిన్నాభిప్రాయాలు లు ఉన్నప్పటికీ 80 శాతం మంది రైతులకు 2 లక్షల రూపాయల లోపు రుణమాఫీ జరగడం పట్ల ఆయన అభినందించారు. అలాగే కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం పథకం అమలు కావడం లేదని 18 ఏండ్లు దాటిన వివాహిత మహిళలకు నెలకు ?2,500 నగదు పథకం వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందించే పథకం, కౌలు రైతులను కూడా రైతు భరోసా పథకం లాంటిది ఇంకా అమలు కావాల్సి ఉందని మొదటి రెండున్నర సంవత్సరాల కాలంలో ఈ పథకాలన్నింటిని అమలు చేసేలా తగు కార్యాచరణ రూపొందించాలని ఆయన సలహా ఇచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ఇప్పుడిప్పుడే వ్యతిరేకత ప్రారంభమవుతుందని అందుకని బహు జాగ్రత్తతో వ్యవహరించాలని మంత్రుల దూకుడుకు కళ్ళే%శీ% వేయాలని ఆయన సూచించారు దీపావళి కి ముందే బాంబులు పేలుస్తామన్న బాంబుల శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి ని ముందుగా కట్టడి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# బండారుపల్లి లో ఘనంగా జరిగిన మెగా పేరెంట్స్ డే..



**మనం ప్రజాప్రతినిధి ఏర్పేడు మండలం.** ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అదే విధంగా విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు సారథ్యంలో జరుగుతున్న మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో ఉన్నత పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మకంగా తీసుకొని మెగా పేరెంట్స్ డే కార్యక్రమం కార్యక్రమం రాష్ట్రంలో ఉన్నటువంటి 45 వేల పైచిలుకు స్కూళ్లలో ఒకేసారి 35 లక్షల మంది విద్యార్థులు సుమారు 70 లక్షల మంది తల్లిదండ్రులు 1, 88,000 మంది ఉపాధ్యాయులు 50 వేల పైచిలుకు ప్రజాప్రతినిధులు పాల్గొనే విధంగా గౌరవ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ దేశంలోని ఎక్కడా లేనివిధంగా ఒకేసారి సమావేశపరచడం ఇది ఒక చారిత్రాత్మ అయినటువంటి కార్యక్రమం అని అన్నారు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య బోధనలు మరియు వారిని క్రీడలకు మెరుగైన శిక్షణ ఇచ్చి ముందుకు తీసుకొని ఒక దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం మంత్రి లోకేష్ గారి సారథ్యంలో కట్టుబడి ఉంది అన్నారు విద్య అనేది తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉపాధ్యాయుల కృషితో మెరుగైన విద్యని అందించాలని లక్ష్యముతో కూటమి ప్రభుత్వం పని చేస్తా ఉంది అన్నారు అదేవిధంగా రాజకీయాలకతీతంగా ఈరోజు మెగాపేరెంట్స్ డే నిర్వహించడం ఒక స్ఫూర్తిదాయకం కూటమీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు అదేవిధంగా విద్యార్థులకు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా వారిలో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు పేరెంట్స్ పై అందరిపై ఉంది ఆ విధంగా నేటి బాలలే రేపటి పౌరులు అనే విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యతలో భాగంగా సమగ్రమైన ఆలోచన చేసుకొని తల్లిదండ్రులతో కూడా సమావేశమై ముందుకు పోవాల్నా ఆలోచనతో ఈరోజు ఈ యొక్క మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశంతో గౌరవ విద్యా మంత్రివర్యులు యువ నేత లోకేష్ ముందు చూపుతో తీసుకువచ్చినటువంటి కార్యక్రమం అన్ని గురువారెడ్డి అన్నారు ఈకార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువాయూర్ తో పాటు విద్యా కమిటీ అధ్యక్షులు తిరుపాల్రెడ్డి ముని రాములు రెడ్డి మాజీ సర్పంచ్ శివశంకర్ రెడ్డి సుబ్రహ్మణ్య యాదవ్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

